# అడల్ట్స్ ఓన్లీ కథ A



# భావాభరణాలు

''నేను..నేను ఇంకా కన్యనే!'' నెమ్మదిగా పలికింది సుమాల్య. వింటున్న సుమిత్ర, సుప్రజ ఉలిక్కిపడ్డారు. పొరపాటుగా విన్నామేమో అన్నట్లు ప్రశ్నార్థకంగా చూసారు.

''మీరు వింటున్నది నిజమే! శృంగారం అనేది శారీరకమే అయితే నా కన్నెచెర విడలేదు. అయితే మానసికంగా మాతృత్వంలోని మధురిమను సైతం అనుభవించాను'' తన్మయంగా చెప్పింది సుమాల్య.

సుమాల్య, సుమిత్ర, సుప్రజ ముగ్గురూ చిన్ననాటి స్నేహితులు. అరటిచెట్ల బడిలో ప్రారంభమైన వారి స్నేహం, గర్ల్స్ హైస్కూల్‌లో చేరేనాటికి చిగురుమొగ్గగా, మొగ్గ పూవుగా మారినట్లు పరిమళ పుష్పమై వికసించింది. కాలేజీస్థాయిలో మనసు పొరల్లో బలంగా వేళ్ళూనింది.

సుమాల్య ఆర్ట్స్, సుమిత్ర కామర్స్, సుప్రజ సైన్స్‌లో చేరారు వారి అభిరుచుల కనుగుణంగా.

ముగ్గురివీ భిన్నాభిప్రాయాలైనా, విభిన్న ధృవాలకే ఆకర్షణ ఎక్కువన్న సిద్ధాంతం వారి విషయంలో ఋజువైంది.

అభిప్రాయభేదాలు గల వారికి సయోధ్య కుదరడం ఎంత విచిత్రమో, వారి పేర్లు కలవడం కూడా కాకతాళీయం. కాలేజీలో వారి నిక్‌నేమ్ 'సు'త్రయం.

ప్రతి కలయికలోనూ ఎన్నో ఊసులు, ఎన్నెన్నో సంగతులు పంచుకుంటూ అనుభూతులను పెంచుకుంటున్న వారికి స్నేహసుధ అనుభవైక వేద్యం. కుటుంబ పరిస్థితుల దృష్ట్యా ముందుగా సుమిత్రకు, తర్వాత సుప్రజకు, ఆఖరుగా సుమాల్యకు పెళ్ళిళ్ళయ్యాయి.

సుప్రజకు పెళ్ళవగానే భర్తతో కలిసి గల్ఫ్ కంట్రీస్ వెళ్ళిపోయింది. సుమిత్ర అత్తవారిల్లు పక్కనే ఉన్న పల్లెటూరే అయినా ఆమె భర్త ఢిల్లీలో సెంట్రల్ గవర్నమెంట్‌లో పనిచేస్తున్నాడు. అందు వలన సుమిత్ర నివాసం ఢిల్లీకి మారింది.


సుమాల్యకి భాషాభిమానం ఎక్కువ. అందుకే తెలుగు సాహిత్యంలో పి.జి. చేసి జూనియర్ కాలేజీలో లెక్చరర్‌గా చేస్తోంది. పి.హెచ్.డి. చేయాలన్న కోరిక ఆమెది.

సుమిత్ర ఢిల్లీలో, సుప్రజ గల్ఫ్‌లో, సుమాల్య సిటీలో స్థిరపడ్డారు. అయితే పెళ్ళిళ్ళయ్యాక ఎప్పుడూ కలుసుకోలేదు. ఉత్తరాల వలన పెరిగిన సాన్నిహిత్యం ఆరంభశూరత్వం అయింది.

కొన్నేళ్ళ తర్వాత సుమాల్య దగ్గర నుండి సుమిత్రకు, సుప్రజకు ఉత్తరాలు అందాయి ముగ్గురూ ప్రత్యక్షంగా కలుసుకుంటే బావుండునన్న సారాంశంతో.

మంచి మనసుకు మంచిరోజులు అన్నట్లుగా సుముహూర్తం తోడయింది. అనుకోకుండా సుప్రజ, భర్త ఇండియా వస్తున్నారు. సుమిత్ర కూడా భర్త అనుమతితో పుట్టింటికొస్తున్నట్లు సుమాల్యకు జాబు రాసింది.

ముగ్గురూ ప్రత్యక్షంగా ముచ్చట్లు కలబోసుకునే సమయం ఆసన్నమైంది. ఎప్పుడూ వారి సమావేశాలకు చోటిచ్చిన సీతారామస్వామి ఆలయమే ఈసారీ



టి.పి. హేమమాలిని

వేదిక అయింది.

ఆవరణలో ఉన్న పున్నాగచెట్టు పూలు చల్లి స్వాగతించింది.

స్నేహితుల సమాగమానికి సహకరించాలన్నట్లు సన్నగా వీచిన సాయంత్రపు మలయానిలానికి గుడిగంటలు చిన్నగా ధ్వనించాయి.

''అబ్బబ్బ! త్వరగా చెప్పేయండే! మీ సంగతులు తెలుసుకోవాలన్న ఆసక్తి 'ఇంతింతై..' లెవెల్లో పెరిగిపోయింది'' తన మాటలనిండా ఉత్సుకతతో తన సహజ ధోరణిని ప్రదర్శించింది సుమిత్ర.

''అంత తొందరగా ఉంటే నువ్వే మొదలెట్టు తల్లీ!'' సుమిత్ర కంగారుకి నవ్వింది సుప్రజ.

వీరి మాటలు వింటున్న సుమాల్య అందానికి ఆమె మందహాసం తోడయింది.

''ఇదెవరండీ బాబూ! కలుసుకుందామని ఉత్తరాలు రాసి తీరా కలిసాక మాటా, మాటా లేకుండా లిప్‌స్టిక్ యాడ్‌లోలా పెదాలు సాగదీస్తోంది''



కారణం అదే కాదుగా! నాకు కావలసిన ఆనందం వాటితో కలగడం లేదు. చీకటి పడితే మందు ముట్టనిదే మా ఆయన ఉండలేరు. చిన్న సరదాగా మొదలైన అలవాటు వ్యసనంగా మారింది. దానివలన నాకు ఆర్థికపరంగా సమస్యలు లేకపోయినా, వేరే రూపంలో చిక్కులు ఎదురైనాయి. పదిరోజులకో, నెలకో ఓసారి మూడ్ వస్తుంది ఆయనకు. నాకు ఒక్కోసారి మనసు కలుగుతుంది, మరోసారి కలగదు. యాంత్రికంగా స్పందించడమే. చాలాసార్లు ఆయన అపజయాన్నే ఎదుర్కొంటారు. కారణం తాగుడేనన్న సంగతి ఆయనకూ తెలుసు. కానీ మానలేరు. మారలేరు. ఇదే నా దాంపత్యం. అందుకే నా మనసంతా కొత్తచీరలపై, నగలపై మళ్లించుకుని వాటిలోనే ఆనందాన్ని వెతుక్కుంటాను. పిల్లల్ని ఇంటి దగ్గర ఉంచకపోవడానికి కూడా అదే కారణం'' నిర్లిప్తతతో కూడిన నిరాశ ధ్వనించింది సుమిత్ర స్వరంలో.

''సుమాల్యా! నువ్వు మాట్లాడితే

## కష్టం

**కొంతమంది హీరోయిన్స్‌కి వెరైటీగా నటించడం అంటే ఇష్టం. సెక్సీ డాల్‌గా పేరు తెచ్చుకున్న సమీరారెడ్డికి సాదాసీదా పాత్రలంటే అంత ఇంట్రెస్ట్ ఉండదుట. సినిమాల్లోకి వచ్చినప్పటినుంచీ సెక్సీపాత్రల తారగా ముద్రపడిన తనకి మామూలు అమ్మాయిలా నటించడం చాలా కష్టం అంటోంది. నాకు కొన్ని కోరికలున్నాయి. వాటిని నెరవేర్చుకోవడానికి ప్రయత్నిస్తున్నాను అంటున్న సమీరారెడ్డి ఇకనుంచి ఇలాంటి పాత్రల ఎంపికలో తన ఇమేజ్‌ని దృష్టిలో పెట్టుకుంటానంటోంది.**

సుమిత్ర కామెంట్ చేసింది.

''సుమీ! ముందుగా నీకే పెళ్ళయింది కాబట్టి నువ్వే మొదలెట్టు'' అంది సుప్రజ.

''సరే!'' అంటూ ప్రారంభించింది సుమిత్ర.

''నా లైఫ్ గురించి చెప్పాలంటే...హ్యాపీ లైఫ్! సినిమాలు, షికార్లు పార్టీలు, ఫంక్షన్స్, చీరలు, నగలు..ఓహ్! వండ్రఫుల్! అయామ్ రియల్లీ ఎంజాయింగ్ మై లైఫ్! ఇద్దరు పిల్లలు, వారిద్దరినీ రెసిడెన్షియల్ స్కూల్‌లో వేసేసాం, మా ఆనందానికి అడ్డు ఉండదని'' సుమిత్ర చెప్పే తీరే ఆమె సంతోషాన్ని వ్యక్తపరిచింది.

''ఉంటున్నది ఫారిన్ కంట్రీ కదా! మెకానికల్ లైఫ్. నేను కూడా జాబ్ చేస్తున్నాను. ఇద్దరం పొద్దున్నే వెళ్ళిపోవడమే బాబును క్రెచ్‌లో వదిలి. తిరిగి ఉస్సురంటూ రాత్రికి చేరుకోవడం. అక్కడుండగా వీలైనంత సంపాదించి త్వరగా ఇండియా వచ్చేయాలని ప్లాన్'' సుప్రజ చెప్పింది.

''మనం వసపిట్టల్లా వాగుతున్నాం. కానీ, అదేం మాట్లాడడం లేదు చూసావా!'' సుమాల్యని చూస్తూ అంది సుమిత్ర.

''మీరు మాట్లాడుతున్నారుగా. కానీండి'' ఎప్పటిలానే చిరునవ్వు.

''సుప్రజా! ఫ్రాంక్‌గా అడుగుతున్నాను. పైపై మెరుగుల సంగతి పక్కన పెడితే, నీ సంసార జీవితం ఎలా ఉంది? అదేనే..పడకటింటి భాగోతం. ఆ విషయాలు ఫ్రెండ్స్‌తో తప్ప మాట్లాడలేం కదా!'' ఉండబట్టలేక అడిగేసింది సుమిత్ర.

''అంత చెప్పుకోదగ్గది కాదు నా బెడ్‌రూమ్ మేటర్. అంతా రొటీన్. ఆహార, నిద్ర, భయ, మైధునాలు ప్రాణం ఉన్న ప్రతీ జీవికీ సహజమే కదా! అంతా రొటీన్! ఒక పని చేసినట్లు ముగించేయడమే! మరి నీ మాటేంటి?'' మామూలుగా చెప్పింది సుప్రజ.

అంతవరకూ హుషారుగా ఉన్న సుమిత్ర మొహంలో బాధ తాలూకు గుర్తులు స్పష్టమయ్యాయి.

''నాదంతా మేడిపండు జీవితం! కావలసినన్ని చీరలు, నగలు ఉన్నాయి. కానీ స్త్రీ సంతోషానికి

వినాలనుంది. నీ శ్రీవారి ముచ్చట్లు చెప్పవే!''

''చెప్పడానికి సింపుల్. మా ఆయన తరపు ఎవరూ లేరు. పెళ్ళికి ముందు మామగారు, తర్వాత అత్తగారు పోయారు''

''సరే! నగలు ఏమేం ఉన్నాయి నీకు?'' పచ్చని మెడలో ప్రకాశిస్తున్న పసుపుతాడును చూస్తూ కావాలనే అడిగింది సుమిత్ర.

''బంగారు ఆభరణాలయితే ఏం లేవు?'' సుమాల్య చెప్పింది.

''నువ్వేనా ఇలా మాట్లాడుతున్నది? ఎన్నెన్ని కబుర్లు చెప్పేదానివి ఆరోజుల్లో! బాగా డబ్బున్న వాడిని పెళ్ళాడి ఒంటినిండా నగలు వేయించుకుంటాను అనే దానివి కదా!'' ఆరా తీసింది సుమిత్ర.

''అనే దానిని కానీ అనుకున్నవన్నీ జరుగుతాయా? అయినా నాకు నగలు లేవని నువ్వెందుకనుకుంటున్నావు? నాకు ఏడువారాల నగలున్నాయి'' గర్వంగా చెప్పింది సుమాల్య.

''అబ్బో! అయితే నీతోపాటు హైదరాబాద్ వచ్చి మరీ చూడాల్సిందే!'' అబ్బురంగా అంది

సుమిత్ర.

''అబ్బబ్బబ్బ! నువ్వు నోరు మూస్తావా కొంత సేపు? చీరలు, నగలు సంగతి అలా ఉంచు సుమాల్యా! మా ఇద్దరి దాంపత్య జీవితం గురించి విన్నావు కదే! నీ సంగతి చెప్పు!'' సుప్రజ సుమిత్రకు అడ్డు తగిలింది.

''నేను...నేను ఇంకా కన్యనే!'' నెమ్మదిగా పలికింది సుమాల్య.

''ఇప్పటివరకూ నువ్వు కన్యవేనా? ఏం ? ఎందుకని? నువ్వంటే అతనికిష్టం లేదా? పెళ్ళికి ముందు ఎవర్నైనా ప్రేమించావా?'' తమకు తెల్సిన పరిజ్ఞానాన్ని ప్రదర్శించారు ఇద్దరూ.

''మీరనుకున్నవేమీ కాదు. అన్నీ సవ్యంగా భగవంతుడు జరిపించి ఉంటే ఈపాటికి ముద్దులొలికే పాపాయికి గోరు ముద్దలు తినిపిస్తూ ఉండేదానిని. పెళ్ళిచూపులయిన తర్వాత నిశ్చితార్థం జరిగింది. ముహూర్తాలు లేకపోవడంతో పెళ్ళి మూడు నెలల తర్వాత జరిపించాలని నిర్ణయించారు. అదే సమయంలో ఆయనకి గుజరాత్ ట్రైనింగ్ వేసారు. అప్పుడే...అప్పుడే...'' చెప్తున్న సుమాల్య పెదవులు కంపిస్తున్నాయి.

''అప్పుడే గుజరాత్‌లో సంభవించింది పెను భూకంపం. సరిగ్గా అదే సమయంలో ఆయన అక్కడ ఉండడం వలన, శకలాల కింద ఉన్నవారిని రక్షించే ప్రయత్నంలో ఒక గది కప్పు విరిగి దూలాలు ఆయన నడుం మీద పడ్డాయి. దానితో ఆయన సంసార జీవితానికి అయోగ్యుడని తేల్చారు డాక్టర్లు. ఈ విషయం తెలిసిన మా అమ్మా నాన్న పెళ్ళి రద్దు చేసుకుందామనుకున్నారు. కానీ నేను ససేమిరా ఒప్పుకోలేదు. ఆయన కూడా ఉత్తరం రాసారు, తనని చేసుకుంటే నాకే సుఖం ఉండదంటూ. ఇదే పెళ్ళయ్యాక సంభవిస్తే ఏం చేస్తాం? ఆ విషయాన్నే ఆయనకు వివరించి, ఆయన్ని పెళ్ళి చేసుకున్నాను'' వివరించింది సుమాల్య.

''సో సాడ్! అయామ్ వెరీ సారీ మాల్యా! నీకు భగవంతుడు అన్నివిధాలా అన్యాయం చేసాడు'' బాధగా అంది సుప్రజ.

''కావలసినది దొరక్కపోయినా వేరే దానిలో ఆనందాన్ని వెతుక్కోవచ్చు. కానీ నీకా భాగ్యం కూడా లేదు. సంసార సుఖం లేకపోయినా సరిపోయినంత డబ్బుంటే..'' నసిగింది సుమిత్ర.

''ఆనందాన్ని కొనుక్కోవచ్చా! నేను ఇప్పటివరకూ ఎప్పుడూ నిరాశపడలేదు. సుమిత్రా! నువ్వడిగావే బంగారు నగల గురించి. నాకు కూడా కాస్తో కూస్తో బంగారం ఉండేది. కానీ సైడికొండలాంటి పతిని కాపాడే ప్రయత్నంలో, వైద్యానికి నా అపరంజి ఆభరణాలన్నీ అంగట్లోకి చేరాయి. అయినాసరే నేను ప్రతినిత్యం సర్వాభరణ భూషితనే! కానీ పరులెవ్వరూ వీక్షించలేరు. తెల్లవారుతుండగానే ఆప్యాయతతో నా పాపిట్లో ముద్దు పెట్టుకుంటారు ఆయన. అదే నాకు బంగారపు పాపిడి చేరు. నా ముంగురులను సర్దే ప్రయత్నంలో ఆయన చేతివేళ్లు కదులుతుండగా అక్కడ అమరే సూర్యచంద్రులను చూసి కర్మసాక్షి ఆగమనానికి భయపడతాడు. రాత్రి డ్యూటీ తనకు తప్పిపోయిందని చంద్రుడు నిట్టూరుస్తాడు. ఎంత శాంత మూర్తికైనా చిరుకోపం సహజం కదా! అటువంటప్పుడు నా ముక్కు మీద పట్టిన చిరు చెమటలను తన ముక్కుతో తుడిచే యత్నం, నా ముక్కుకు రవ్వలబేసరిని అందంగా అమరుస్తుంది. కేవలం ముక్కులు మాత్రమే ముద్దాడటాన్ని 'ఫిష్‌కిస్' అంటారు. అటువంటి సమయాల్లోనే నా శరీరం పూర్తిగా శృతి చేయబడుతుంది. నేను పక్కకి తిరిగి పడుకున్నప్పుడో, పరీక్ష పేపర్లు దిద్దుకుంటున్నప్పుడో సడిచేయకుండా వెనకనుంచి వచ్చి ఆయన తన నాలుకతో చెవి వెనక భాగాన్ని, చెవి ఆకృతిని స్పృశిస్తారు. అవే నాకు ముత్యాలు, కెంపులు పొదిగిన రాళ్ళజూకాలు, ఎత్తుగొలుసులు.

ఇక నేను పిండి కలుపుతున్నప్పుడో, బట్టలారేస్తుండగానో, నేను రెస్ట్ చేయడానికి వీల్లేని పరిస్థితుల్లో వచ్చి నా మెడ చుట్టూ తన రెండు చేతులూ వేసి దగ్గరకు లాక్కుంటారు. అదే నాకు కాసుల పేరు.

నా ముందుకి వచ్చి, ఎదురుగా నిలబడి నా కళ్ళలో కళ్ళు కలిపే వేళ, ఆయన చేతులు రెండు నా భుజాలను గట్టిగా గుచ్చగా అవి దండ వంకీలన్న అనుభూతి కలుగుతుంది.

వెల్లకిలా పడుకున్నప్పుడు ఉచ్ఛ్వాసనిశ్వాసాలతో ఎగసిపడే ఎదమీద ఆయన వేసే ముద్దుముద్రలు నాకు చాలు. నేను నిద్రపోతున్నాననుకుని, లేస్తానేమోనన్న భయంతో దొంగచూపులు చూస్తూ, చుంబన సౌఖ్యం అనుభవింపచేసే ఆ సమయం నాకు 'రసమయం'. నిజం చెప్పాలంటే అప్పుడే నాలో ఆనందం పతాకస్థాయికి చేరుకుంటుంది. నా నడుం చుట్టుకొలతను కొలిచే ప్రయత్నంలో ఆయన మీసాలు గుచ్చుకుని చేసే చిలిపి చేష్టలు నాకు మోయలేని బరువున్న రత్నాల వడ్డాణం.

కాలేజ్ నుండి నేను రావడం ఆలస్యమయితే, నాకోసం ఎదురుచూస్తూ నేను రాగానే టీ కప్పు అందించి, నా చేతులను ఆర్తితో అందుకుంటారు. నా చేతులను ప్రేమతో రాస్తూ, ఆయన కళ్ళమీద పెట్టుకునే దృశ్యం నాకు చేతులనిండా బంగారుగాజులు వేసుకున్న సంతోషాన్ని కలిగిస్తుంది.

నేను బాగా అలసిపోయినప్పుడు, నేను వారిస్తున్నా వినకుండా నా కాళ్ళు పట్టే నెపంతో నా పాదాల దగ్గరకు చేరి, నాకు స్వాంతన చేకూర్చాలని చేసే సేవలో నా కాళ్ళకు చుట్టుకునే ఆయన చేతులు మణిమంజీరాల్లా శోభిల్లుతాయి.

సుఖంగా పిల్లా పాపలతో తిరుగుతున్న వారిని చూస్తే ఆయనకు అంతులేని దుఃఖం కలుగుతుంది. తను చేతకానివాడిననీ, నన్ను సుఖపెట్టలేకపోతున్నానన్న బాధ ఆయనని దహించివేయగా, ఆయన కళ్ళలోంచి రాలిపడే రెండు కన్నీటి చుక్కలు నా పాదాలపై పడి మువ్వల మెట్టెల్లా ప్రకాశిస్తాయి. ఆయన బాధని తీర్చడానికి, తల్లి తన పాపడ్ని ఒడిలో వేసుకుని లాలించినట్లుగా ఓదారుస్తాను. అటువంటి సందర్భాలలో నేను మాతృత్వంలోని అంతులేని మాధుర్యాన్ని పొందుతాను. అవి అనుభవైక వేద్యం.

ఇప్పుడు చెప్పండే! తాత్కాలికంగా శరీరాన్ని వేడెక్కించి, ఆ వేడిని దింపే ప్రయత్నంలో చేసే కసరత్తులేనా శృంగారంలోని ఆనందానికి తార్కాణం? అది శాశ్వతమేనా?

స్పర్శమాత్రంగానే నాలో రకరకాల భావోద్వేగాలను కలిగించి, అనుభూతులనే ఆభరణాలుగా మలచుకున్న నాలో ఆనందం ఉచ్ఛస్థాయికి చేరుకుని నేను పొందే భావప్రాప్తి నిత్యసత్యం, శాశ్వతం అన్న భావన నాకు కలిగేలా చేసిన నా భర్త వలన కలిగిన సంతృప్తి తాత్కాలికం కాదన్న విషయం మీరు అర్థం చేసుకోగలరా?'' ముక్కుపుటాలు అదిరిపడుతుండగా ఉద్వేగంగా అంది సుమాల్య.

విధివైపరీత్యం వలన ఎదురైన విపత్కర పరిస్థితిని కూడా తనకి అనుగుణంగా మలచుకుని, ఆనందాన్ని సొంతం చేసుకున్న సుమాల్య నిబ్బరానికి అచ్చెరువొందారు సుమిత్ర, సుప్రజ.

శృంగారం రెండు శరీరాలకే కాదు, కలిసిన రెండు మనసులలోని శతకోటి భావనా పరంపరకి అని అర్థమైంది వారిద్దరికీ!

☆

